సుతారంగా వక్క పలుకు అందుకొని నోట్లో వేసుకుంటూ సులోచనవైపు చూశాడు ఆమె కళ్ళు కొంటెగా చూస్తున్నాయి.

మూసుకున్న పెదాల మధ్యన డి బయట పడటానికి గింజుకుంటున్న చిరునవ్వు!

"మీకు శాస్త్రీయ సంగీతం అంటే ఇష్టమేనా!" అంది రెండు క్షణాలు ఆగి!

"చాలా ఇష్టం!" అన్నాడు.

"నాకంటేనా...." ప్రశ్నించి నవైపు చూస్తోంది.

రెండు క్షణాలు ఇద్దరి చూపు కలిశాయి.

"....నాకంటే మీకు ఎక్కు ఇష్టంకాదని చెప్పగలను! నాకు శాస్త్రీయం వింటూవుంటే తిం నిద్రా ఏమీ అక్కరలేదు. బాలమురళీకృష్ణ అంటే నాకు ( ణం! అఫ్‌కోర్స్!....అతని గానం...."

'సులోచన చాలా తెలివిగా ట్లాడగలదు' అనుకున్నాడు రాజారావు.

"రండి! గదిలోకి వెళ్దాం! దినమే బాలమురళి ఎల్.పి. కొన్నాను."

"'స్టీరియో'మీద 'ప్లే'చేస్తాను అంటూ సులోచన లేచింది, రాజారావు మంత్రముగ్ధుడిలా లేచి ని డి ఆమెను అనుసరించాడు. వాళ్ళ పడకగదిలోకి రావడం అదే మొ టిసారి అతనికి! గది మల్లె పూవులా వుంది! గోడలకు ఒకటి రెం డు ప్రకృతి దృశ్యాలు తప్ప మరింకేమీ లేవు! గదిలో ఒక వా గా స్టీరియోవుంది! స్పీకర్లు రెండూ గదికి చెరొకమూలా వున్నా ! గది మధ్యగా డబుల్ కాట్! పైన సీలింగ్ ఫేన్!

"మా బెడ్‌రూమ్‌లో కుర్చీ లేవు! అలా మంచంమీద కూర్చోండి!"

సులోచన వెళ్ళి రికార్డువుంచి యో 'ఆన్' చేసింది!

మంద్రంగా సంగీతం గదిలో లుముకొంది.

"మీ బాలమురళి ఇంగ్లీషు పా లు కూడా పాడేరా?" స్పీకర్లోంచి విన్పిస్తున్న ఇంగ్లీషు పాటవిని వుతూ అడిగేడు రాజారావు.

"మీరు భలే జోక్‌చేస్తారే! ఇ బాలమురళికాదు. 'ఎల్విస్' రికార్డు. ఇది విన్నాక అది ప్లేచేద్దాం

"మీ ఇష్టం! మీరు ఏది వినిపి అది వింటాను."

"ఏంచెప్తే అది చెయ్యరా?" ముగా అడిగింది సులోచన.

రాజారావుకి ఆమె ఆంతర్యం పూర్తిగా అర్థమవుతోంది!

ఇక ఏవిధమైన సందేహాలకు లేదు! అతనిలోని అహం, మొగతనం క్షణంసేపు బయటికివచ్చి బడ్డాయి!

సులోచన అందం అతన్ని వశ రచుకుంటున్నట్లనిపించింది. కాని అంతలోనే భార్య అందమయిన ముఖం అతని కనుల ఎదుట కదిలింది. విజయకు తాను ద్రోహం చే లేడు.

తలఎత్తి ఎదురుగా చూశాడు స్టీరియో అవతల 'ఫోటో ఫ్రేం'లో బిగించిన సారధి ఫొటో తన కే చూస్తున్నట్లనిపించింది.

'ఊహూ! లాభంలేదు! తనీ పం చేయలేడు. నమ్మక ద్రోహం తన చేతకాని పని!' సులోచ ఆకర్షణలో మునిగిపోకముందే తను తేరుకోవాలి! ఆమె అతని దగ్గరకు వచ్చింది.

'ఎల్విస్' పాట తారాస్థాయి చేరుకొంది.

ఆమె మెత్తని చీరకుచ్చెళ్ళు అతని పాదాలను తాకుతున్నాయి.

ముఖంలో ఏభావం వ్యక్తంచేయకుండా సులోచనవైపు చూసాడు.

నడిచేయకుండా నిశ్శబ్దంగా పెదాలుకదిల్చి ప్రవహింపచేస్తున్న సులోచన నవ్వు అతన్ని మహత్తరంగా కదిపేస్తోంది!!



రెండుచేతుల వేళ్ళూ అతని జుత్తులోనికిపోనిచ్చి 'రాజా!' అంటూ అస్పష్టంగా గొణిగింది. క్షణంసేపు ఆమె తీయని ఊపిరి, వేడి స్పర్శ అతన్ని విపరీతంగా కలవరబెట్టేయి.

సారధి 'ఫ్రేం'లోంచి తనవైపే చూస్తున్నట్లనిపించింది.

విజయ అందమయిన ముఖం కనుల ఎదుట కదిలింది!

అంతే!! శక్తినంతటినీ కూడగట్టుకొని సులోచనను వెనక్కు నెట్టి లేచి నిలబడ్డాడు. సులోచన తూలి పడబోయి నిలదొక్కుకుంది.

"సులోచనా! నాకీపని ఇష్టం లేదు!"

నిలబడిన సులోచన రొప్పుతోంది. ఆకలిగొన్న ఆడపులిలా ఆమె కళ్ళు ఎర్రబడి ఉన్నాయి. ఆమె అధరాలు కోపంతో వణికిపోతున్నాయి. బుగ్గలు కందిపోయి అరుణిమదాల్చేయి.

సులోచన వంక తేరిపార చూడటానికి కూడా భయం వేసింది అతనికి. గాభరాగా అడుగులు వేసుకుంటూ గదిలోంచి బయటకు వచ్చాడు.

రోడ్డు ఎక్కి ఇంటివైపు నడక ప్రారంభించాడు.

రాజారావుకు తనేదో వింత మనిషిగా మారిపోయిన అనుభూతి కల్గుతోంది. నుదుట పట్టిన చెమటను రుమాలుతో అద్దుకున్నాడు. సులోచన తనపై కోరిక పెంచుకుంది. తనను ఆమెలోకి

ఆహ్వానించింది. ఈ చర్యలకు తన బాధ్య ఎంతవరకూ ఉంది?

ప్రత్యక్షంగాగాని, పరోక్షంగా తానెప్పుడూ సులో చనపై అటువంటి భావం ప్రకటించలేద ప్రకటించడమేకాదు. అసలు తనకా భావమే రాలేదు ఇంతకుము సులోచనను మిత్రుని భార్యగానే చూశాడు. కాని ఊహల్లో న నా తనకు దురుద్దేశం లేదు. అయితే ఈదినం ఫొటో ఆల్బమ్ తి గేస్తుంటే అందమయిన ఆమె కనులను, పెదాలను చూసి చలి న మాట వాస్తవం! కాని సులోచన కల్పించిన పరిస్థితులే అంద కారణం. సులోచన ప్రతి చర్యలోను తనను ఆకర్షించడానికి న్నాలు చేసింది. ప్రతి మాటలోనూ తనను కవ్వించింది!

అంతటి అనుభవాన్నితప్పించుకోటం ఎంత అసాధ్యం?

'తనకి పూర్తి అయిష్టత వుంటే, డ్రాయింగ్ రూంలోంచే తప్పించుకొని బయటపడి ఉండేవాడు. కాని బెడ్ రూంలోకి ఎందుకు వెళ్ళినట్లు?'

మొదటే పరిస్థితి విషమించకుండా సుకొని వుంటే ఇంత విపరీతంగా తయారయి వుండేదికాదు.

తనదీ కొంత పొరపాటు వుంది.


ఈనాడు ఈసంఘటన జరిగిపోయి టే-తను ఆజన్మాంతం విజయ దగ్గర దోషిలా తలవంచుకోవల వచ్చేది. ఈ నిజం ఆమెకు తెలియకపోయినా, తన అంతరాంత లను దొల్చక మానదు!

విజయను తాను గాఢంగా ప్రేమిస్తు న్నాడు!

విజయ కూడా తనను ప్రాణప్రదం అభిమానిస్తోంది!

తీయగా సాగే ఈ జీవన సంగీత మాధురిలో అపస్వరాలు తాను వినలేదు!

తను చేసిన పనిని మనసు సమర్థిస్ వుంటే గుండెలనిండా గర్వం పేరుకొంది రాజారావుకు. ప్రప ాన్ని జయించినంతటి ఉత్సాహం అతని మనసులో కదలాడింది. తృప్తితో ఉషారుతో నడుస్తున్నాడు రాజారావు! ధిమలుపు తిరిగి ఇంటి వైపు నడవబోయి క్షణం సే ఆగిపోయాడు. చీకట్లో మసగ్గా కన్పించిన ఆ ద్మ ంం అతని ఆలోచన లకు ఆనకట్ట వేసింది. తన ఇం తలుపులు తెరుచుకొని ఎవరో యువకుడు గాభ రా బయటికి వచ్చి ఇటూ అటూ చూసి రోడ్డు ఎక్కి వే గా నడిచి వెళ్ళిపోతు న్నాడు. ఆ చీకట్లో అత నె ో గుర్తు పట్టలేక పో ాడు. అతని మనసును ఏ శంక పీడించింది.



మెల్లగా వెళ్ళి ఇంటి తలుపులు తోశాడు. తలుపులు తెరుచు కున్నాయి. సవ్వడి చేయకుండా వరండా దాటి వెళ్ళి గదిలో 'స్విచ్' వేశాడు.

ఎదురుగా ంచం మీద కూర్చుని ఉంది విజయ!

మోకాళ్ళ ద తలపెట్టుకొని ముడుచుకొని కూర్చుని ఉంది.

ఆమె జు చెదిరిపోయి ఉంది. చీర అస్తవ్యస్తంగా వుంది.

పక్క మీద నలిగి వత్తలైపోయిన గులాబీరేకులు!

దీపం వెల్గానే తలఎత్తి రాజారావును చూసి స్థంభీభూతురా లయింది విజయ!

"మీరు సిని ాకు వెళ్ళలేదా?" మెల్లగా గొణిగింది. ఆమె మాటలు తడబడ్డాం .

"ఏం తొం రగా వచ్చేనని ఆశ్చర్యపోతున్నావా" రాజారావు అరిచేడు.

అతని కంఠం నిండా క్రౌర్యం ధ్వనించింది.

విజయ మాట్లాడలేదు.

"ఏం? మాట్లాడవేం?"

ఉప్పెనలా ముంచుకొస్తున్న దుఃఖాన్ని ఆపుకునే యత్నం చేస్తోంది విజయ.

"వాడెవడు!" మళ్ళీ కసిగా అడిగేడు.

"మా బావ ..." మెల్లగా అంది. "ఇలా వచ్చి కూర్చోండి, జరిగినదంతా చెప్తా !"

"ఇక్కడే ంటాను. నువ్వు చెప్పదల్చుకున్న కథ అర్జెం టుగా తయారుచేసి చెప్పు!"

విజయ అ ివైపు చూసింది.

"మా బావ వర్క్ షాపులో పనిచేస్తున్నాడని చెప్పేదాన్ని కదా! మొన్ననే ఏదో పనిమీద మద్రాసు వెళ్ళేడట! తిరిగి వెళిపోతూ 'కనెక్షన్ ట్రయిన్'కు కాస్త ఆలస్యం ఉంటే ఇక్కడకు వచ్చేడు! మీరు సినిమాకు వెళ్ళేరని చెప్పాను. పదకొండు గంటలకు రైలుం దిట! వెళ్ళిపోయాడు!"

ఆమె గొంతు నూతిలోంచి వచ్చినట్లుంది...

ఆమె కను నుండి నీళ్ళు ఉబికి వస్తున్నాయి.

"వాడప్పుడే వెళ్ళిపోయాడని ఏడుస్తున్నావా? లేక నేను అప్పుడే వచ్చేసినందుకు ఏడుస్తున్నావా?"

కళ్ళు తుడుచుకొని రోషంగా భర్తవైపు చూసింది విజయ.

"రెంటికీకాదు! నా కర్మ ఇలా కాలినందుకు ఏడుస్తున్నాను! ఈ పరిస్థితిని ఏమాత్రమైనా అర్థంచేసుకోకుండా మీరు మాట్లాడుతున్నం దుకు ఏడుస్తున్నాను. ఏడవటం తప్ప ఇంకేం చేయలేని ఆడదాన్ని కదూ! అందుకే ఏడుస్తున్నా!" ఆమె రెండు చేతులతో ముఖం కప్పేసుకుంది.

"మా ఇద్దరి మధ్య ఇప్పుడేం జరగలేదు—నమ్మండి! అంటావు అంతేనా!" వ్యంగ్యంగా అన్నాడు.

"బావ స్వతహాగా మంచివాడు!మరి అతన్ని ఏపిశాచి ఆవహిం చిందో తెలీదు. బలాత్కారం చేయబోయాడు. అరిచి గోలచేస్తానని బెదిరిస్తే వెళ్ళిపోయాడు! అంతలోనే మీరూ వచ్చేరు. అంతే! అంత కంటే ఏమీ జరగలేదు! నా మాటనమ్మండి!"

